# ప్రజల సమస్యలను తెలుసుకునేందుకు కోటంరెడ్డి





నెల్లూరు పెన్ పవర్ మార్చి 18.నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని 21వ డివిజన్, రవీంద్ర నగర్ నందు స్థానిక ప్రజల సమస్యలను తెలుసుకునేందుకు కూటమి నాయకులు స్థానికులతో కలసి పర్యటించిన టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి. 21వ డివిజన్ అభివృద్ధికి 3కోట్ల 70 లక్షల రూపాయల నిధులు కేటాయించాము. టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో, నెల్లూరు రూరల్ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి సారథ్యంలో నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో వందల కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి.21వ డివిజన్ రవీంద్ర నగర్ కు సంబంధించిన డ్రైన్ల సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా చేపట్టవలసిన చర్యలకు ప్రణాళికలు రూపొందిస్తాం. టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి. నెల్లూరు రూరల్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న నెల్లూరు రూరల్ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి నెల్లూరు రూరల్ అభివృద్ధికి సహకరిస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మంత్రి నారా లోకేష్ నెల్లూరు రూరల్ ప్రజల పక్షాన ధన్యవాదాలు. తెలిపారు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి పై కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ కంటే సాయి బాబా, కో క్లస్టర్ ఇంచార్జ్ కోటి రెడ్డి, 21వ డివిజన్ టిడిపి అధ్యక్షుడు చాన్ భాష, టిడిపి నాయకులు దిలీప్ రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డి, ఒంగోలు సురేష్, మాస శ్రీనివాసులు, ప్రకాష్, రహీమ్, ప్రసాద్, నిఖిల్, వెంకటేశ్వర్లు, కోడూరు రవి, వసంత్, అనిల్, సురేష్ మరియు స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యానికి మద్దతు ధర కల్పించాల్సిందే కాకాణి





నెల్లూరు పెన్ పవర్ మార్చి 18. శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, సర్వేపల్లి నియోజకవర్గం, మనుబోలు మండల కేంద్రంలో పర్యటించిన మాజీ మంత్రి వర్యులు ఉమ్మడి నెల్లూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డా కాకాణి గోవర్ధన్ రెడ్డి కూటమిపాలనలో రైతులు మద్దతు ధర లేక విలవిలలాడుతున్నారు జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మూడు వేల కోట్ల రూపాయలతో ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు చేస్తే, కూటమి ప్రభుత్వం కేవలం మొక్కుబడిగా 500 కోట్ల స్థిరీకరణ నిధి ఏర్పాటు చేశారు జగన్మోహన్ రెడ్డి పాలనలో రైతులు సంతోషంగా ఉంటే,

కూటమిపాలనలో దుఃఖం వెళ్లబుచ్చుతున్నారు రైతులకు మద్దతు ధర కల్పించకపోతే రైతుల పక్షాన నిలబడి పోరాటాలు చేస్తాం ఇటీవల మృతి చెందిన సులోచనమ్మ, జనార్ధన్ నాయుడు కుటుంబ సభ్యులను, కాలు దెబ్బ తగిలి విశ్రాంతి తీసుకుంటున్న వెంకట కృష్ణా రెడ్డి పరామర్శించిన కాకాణి

# దివ్యాంగ శక్తి పథకం ప్రారంభోత్సవం







బుచ్చిరెడ్డిపాలెం పెన్ పవర్ 18. బుచ్చిరెడ్డిపాలెం మున్సిపాలిటీలో ఆర్ టి సి డిపో ప్రాంగణం నందు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపుమేరకు కోవూరు నియోజకవర్గ శాసన సభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న దివ్యాంగ శక్తి పథకం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న బుచ్చిరెడ్డిపాలెం మున్సిపల్ చైర్పర్సన్ మోర్ల సుప్రజా మురళి ఈ కార్యక్రమంలో చైర్పర్సన్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దివ్యాంగుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యతనిస్తుందని, రాష్ట్రంలో దివ్యాంగులకు ఆర్టీసీ బస్సులో ఉచిత సదుపాయం కల్పిస్తూ కూటమి ప్రభుత్వం ఉత్తరువు జారీ చేస్తుందని, సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్ప్రెస్, పల్లె వెలుగు, అల్ట్రా పల్లె వెలుగు, ఎక్స్ప్రెస్ బస్సుల్లో మహిళలకు శ్రీ శక్తి పథకం కింద ఉచిత ప్రయాణం కల్పిస్తుండగా, వీటిలో దివ్యాంగులకు కూడా ఉచిత ప్రయాణం వర్తింప చేసిందని, ఈ పథకాన్ని ఈ రోజున గుంటూరు బస్టాండ్ లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రారంభిస్తున్నారని, ప్రస్తుతం దివ్యాంగులకు మెట్రో ఎక్స్ప్రెస్, పల్లె వెలుగు, అల్ట్రా పల్లె వెలుగు, ఎక్స్ప్రెస్, నాన్ స్టాప్, అంతరాష్ట్ర ఇంటర్ స్టేట్, సప్తగిరి ఎక్స్ప్రెస్ తిరుమల ఘాట్ రోడ్ లో తిరిగేవి , అల్ట్రా డీలక్స్, బస్సు సర్వీసులోని టికెట్ చార్జీలో 50% రాయితీ తీస్తున్నారని, ఇకపై జీరో ఫెయిర్ టికెట్ జారీ చేస్తారేమో, విజయవాడ విశాఖపట్నం నగరాల్లోని సిటీ ఆర్డినరీ బస్సుల్లో ఉచిత ప్రయాణం సదుపాయం ఉందని, తాజా ఉత్తర్వు నేపథ్యంలో పల్లె వెలుగు, అల్ట్రా పల్లె వెలుగు, ఎక్స్ప్రెస్, మెట్రో ఎక్స్ప్రెస్, బస్సుల్లో కూడా దివ్యాంగులకు ఉచిత ప్రయాణానికి అవకాశం కల్పిస్తారని, రాష్ట్రంలో 11 లక్షల మంది దివ్యాంగులు ఉన్నట్లు సంబంధిత శాఖ అధికారుల సమాచారం అని, ప్రస్తుతం ఆర్టీసీలో రెండు లక్షల మంది దివ్యాంగులు మాత్రమే పాస్ వినియోగించుకుంటున్నారని, మొదటి నుంచి దివ్యాంగుల సంక్షేమానికి, ఆత్మగౌరవానికి, ప్రాధాన్యత ఇచ్చిన ఘనత టిడిపి ప్రభుత్వానిదే అని తెలియజేశారు... కార్యక్రమంలో వైస్ చైర్మన్లు, కౌన్సిలర్లు, ఆర్టీసీ బస్ డిపో యాజమాన్యం, టిడిపి, బిజెపి, జనసేన, నాయకులు పాల్గొన్నారు...

# యువత కార్యదర్శి షేక్ మీర్జాకు ఘనంగా జన్మదిన వేడుకలు





శ్రీకాళహస్తి, పెన్ పవర్, మార్చి 18: నియోజకవర్గ యువత కార్యదర్శి షేక్ మీర్జా జన్మదిన సందర్భంగా శ్రీకాళహస్తి పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని బొజ్జల బృందమ్మ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయగా, పెద్ద ఎత్తున పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హాజరై వేడుకలను ఉత్సాహంగా జరిపారు. ఈ సందర్భంగా షేక్ మీర్జాకు దుపట్టా కప్పి, పుష్పగుచ్ఛాలు అందజేసి ఘనంగా సన్మానించారు. అనంతరం కేక్ కట్ చేసి జన్మదినాన్ని ఆనందంగా జరుపుకున్నారు. నాయకులు మీర్జాకు దీర్ఘాయుష్షు, మరింత ప్రజాసేవ చేయాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ, యువతలో సేవాభావం పెంపొందించడంలో షేక్ మీర్జా చేస్తున్న కృషి ప్రశంసనీయమని పేర్కొన్నారు. నియోజకవర్గ అభివృద్ధి, పార్టీ బలోపేతం కోసం ఆయన నిరంతరం కృషి చేస్తున్నారని కొనియాడారు. యువతకు ఆదర్శంగా నిలుస్తున్నారని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు జి. విజయ్ కుమార్‌తో పాటు తెలుగుదేశం పార్టీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పెన్ పవర్
రాయలసీమ
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా । తిరుపతి జిల్లా । చిత్తూరు జిల్లా । వై.ఎస్.ఆర్. కడప జిల్లా ।

# ట్రాన్స్ఫార్మర్లను దొంగలించే 5 గురు దొంగల ముఠా అరెస్ట్

**తిరుపతి నెల్లూరు జిల్లాలలో195 ట్రాన్స్ఫర్లు ధ్వంసం.**
**4 లక్షల విలువ గల 400 కేజీల రాగి, రెండు ఆటోలు రెండు ద్విచక్ర వాహనాలు స్వాధీనం.**
**తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్ సుబ్బరాయుడు.**



తిరుపతి క్రైమ్ బ్యూరో, పెన్ పవర్,మార్చ్ 18. తిరుపతి, నెల్లూరు జిల్లా లో వ్యవసాయ పొలాలలోని ట్రాన్స్ ఫార్మర్ లను లక్ష్యంగా చేసుకొని, అందులోని రాగి వైర్ల ను దొంగతనం చేస్తున్న ఐదుగురు సభ్యుల దొంగల ముఠా ను అరెస్టు చేసినట్లు తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్ సుబ్బరాయుడు విలేకరుల సమావేశంలో వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ....తిరుపతి, నెల్లూరు జిల్లాలలో ట్రాన్స్ఫార్మర్లు చోరీకి గురవుతున్నాయని రైతుల వద్ద నుండి పలు ఫిర్యాదులు అందడంతో ప్రత్యేక దృష్టి పెట్టామన్నారు. జిల్లా క్రైమ్ అదనపు యస్పీ శ్రీనివాసులు పర్యవేక్షణ లో నాయుడు పేట డియస్పీ చెంచు బాబు ఆధ్వర్యం లో వెంకటగిరి ఇన్స్పెక్టర్ రమణ, బాలయ్యపల్లి, డక్కిలి యస్. ఐ లు గోపి శివ శంకర్ రావు సిబ్బంది తో వివిధ బృందాలు ఏర్పాటు చేసి, వివిధ కోణాలలో దర్యాప్తు చేయడం జరిగిందన్నారు. విచారణ లో భాగంగా ఓ బృందం బాలయ్యపల్లి మండలం లోని జయంపు క్రాస్ రోడ్ వద్ద ఐదుగురు అనుమానాస్పద వ్యక్తులను గుర్తించి పట్టుకోవడం జరిగిందన్నారు.జయంపు నుండి గొల్లపల్లి వైపు గా వెళుతున్న వారి వద్ద దొంగతనం కి ఉపయోగించిన పరికరాలు, దొంగతనం చేసిన రాగి వైర్ ను స్వాధీనం చేసుకున్నారు. దొంగ సొత్తు అని తెలిసి కొనుగోలు చేసిన మనుబోలు కి చెందిన రాఘవ అనే వ్యక్తి ని అరెస్టు చేయడం జరిగిందన్నారు.తిరుపతి జిల్లాల్లో సుమారు 195 ట్రాన్స్ ఫార్మర్ లలో దొంగతనం చేసినట్లు గుర్తించడం జరిగింది. రెండు జిల్లాల్లోనూ రికార్డు లు పరిశీలించగా నిజమని తేలింది. వ 5 గురు ముద్దాయిలు తిరుపతి జిల్లాలో నాయుడుపేట సబ్–డివిజన్ లో 23 కేసులు, పుత్తూరు సబ్–డివిజన్ లో 11 కేసులు, శ్రీకాళహస్తి సబ్–డివిజన్ లో 8 కేసులు, రేణిగుంట సబ్–డివిజన్ లో 2 కేసులు మరియు చంద్రగిరి సబ్–డివిజన్ లో 1 కేసు కాగా తిరుపతి జిల్లాలో మొత్తం 45 కేసుల లో ముద్దాయిలు. నెల్లూరు జిల్లా లోని గూడూరు సబ్ –డివిజన్ లో 10 కేసులు మొత్తం 55 కేసులలో నేరాలు చేసినట్లు గుర్తించడం జరిగింది. ఈ కేసు లో తదుపరి దర్యాప్తు నిమిత్తం ముద్దాయిలను పోలీస్ కస్టడీ కి తీసుకొని విచారించి తదుపరి దర్యాప్తు కొనసాగించడం జరుగుతుంది. ఈ కేసులను ఛేదించడం లో మరియు ముద్దాయిలను అరెస్ట్ చేసి సొత్తు ని స్వాధీనం చేసుకోవడం లో కీలక పాత్ర పోషించిన క్రైమ్ ఆధనపు యస్పీ శ్రీనివాసులు, నాయుడుపేట డియస్పీ చెంచు బాబు, వెంకటగిరి ఇన్స్పెక్టర్ రమణ, బాలాయపల్లి ఎస్.ఐ శ్రీ కె. గోపి గారు మరియు పోలీసు సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ .మురళి కృష్ణ, కానిస్టేబుల్ ఖాదర్ మస్తాన్, .తిరుపాలు, శ్రీనివాసులు, అజయ్ బాబు హోమ్ గార్డులు శ్రీహరి, శీనయ్యలను జిల్లా ఎస్పీ గారు ప్రశంసించి సిబ్బంది కి రివార్డులు అందజేయడం జరిగింది. అరెస్టు చేయబడిన వారు నెల్లూరు జిల్లా మనుబోలు మండలానికి చెందిన 1.బండి వాసు,2. బూదూరు మణి, 3. కత్తి పోలయ్య .4. పురేటి చందు, 5. ఏకోలు మధు తండ్రి : లేట్ పోలయ్య, గుర్తించడం జరిగిందన్నారు. అదే మండలానికి చెందిన 6. చల్లా రాఘవ ముద్దాయిల వద్ద నుండి దొంగ సొత్తును కొన్నట్లు గుర్తించారు. దొంగ సొత్తును కొన్నా గాని చర్యలు తప్పవని అతడిని కూడా దోషిగా గుర్తించి అరెస్టు చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో పాదనపు ఎస్పీలు వెంకటరావు, రవి మనోహర్ ఆచారి, శ్రీనివాసులు, వెంకటగిరి డిఎస్పి చెంచు బాబు, సిఐలు సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తి అభివృద్ధిపై సీఎం నారా చంద్రబాబు నాయుడుతో విస్తృత చర్చ -- పెండింగ్ పనుల వేగవంతానికి హామీ



శ్రీకాళహస్తి ,పెన్ పవర్, మార్చి ,18 : ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో జరిగిన తిరుపతి జిల్లా సమీక్షా సమావేశం రాజకీయంగా, పరిపాలనా పరంగా ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ సమావేశంలో పాల్గొన్న సందర్భంగా శ్రీకాళహస్తి నియోజకవర్గానికి సంబంధించిన పెండింగ్ పనులు, అభివృద్ధి కార్యక్రమాలు, మౌలిక వసతుల విస్తరణపై ముఖ్యమంత్రితో విస్తృతంగా చర్చించినట్లు తెలిపారు. ప్రత్యేకంగా రోడ్లు, తాగునీరు, డ్రైనేజీ, విద్యా మరియు వైద్య రంగాల అభివృద్ధికి సంబంధించి పలు ప్రతిపాదనలు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు పేర్కొన్నారు. ఈ అంశాలపై ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందిస్తూ, త్వరితగతిన పరిష్కారం చూపేందుకు అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం పారదర్శకత, బాధ్యతాయుత పరిపాలనకు కట్టుబడి ఉందని, గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో నిలిచిపోయిన పనులను వేగవంతంగా పూర్తి చేయడం లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారం, గ్రామీణాభివృద్ధి, పట్టణ మౌలిక సదుపాయాల విస్తరణపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని చెప్పారు. ముఖ్యమంత్రి మార్గదర్శకత్వంలో తిరుపతి జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి, రాష్ట్రానికి ఆదర్శంగా నిలపాలన్న సంకల్పంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని, ప్రజల ఆశయాలకు అనుగుణంగా సంక్షేమం–అభివృద్ధి రెండింటినీ సమతుల్యంగా అమలు చేస్తున్నామని స్పష్టం చేశారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవడమే తమ ప్రధాన బాధ్యతగా భావిస్తూ, శ్రీకాళహస్తి నియోజకవర్గాన్ని సమగ్ర అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్లేందుకు కట్టుబడి ఉన్నామని పేర్కొన్నారు.

# శ్రీ ప్రసన్న వరదరాజుల స్వామివారికి జై సుబ్రహ్మణ్య స్వామి ట్రస్ట్ నుండి పట్టు వస్త్రాల ఘన సమర్పణ



శ్రీకాళహస్తి , పెన్ పవర్ ,మార్చి ,18 : పట్టణంలోని ప్రముఖ దేవాలయమైన శ్రీ ప్రసన్న వరదరాజుల స్వామి దేవస్థానం లో భక్తి భావనతో నిండిన ఆధ్యాత్మిక కార్యక్రమం ఘనంగా జరిగింది. జై సుబ్రహ్మణ్య స్వామి ట్రస్ట్ ఆధ్వర్యంలో స్వామివారికి పట్టు వస్త్రాలను సమర్పించారు.ఈ సందర్భంగా ట్రస్ట్ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామివారి ఆశీస్సులు పొందారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమంలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడింది.ట్రస్ట్ ప్రతినిధులు మాట్లాడుతూ, భక్తుల సంక్షేమం కోసం ఇలాంటి సేవా కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తామని తెలిపారు. సమాజంలో ఆధ్యాత్మిక చైతన్యం పెంపొందించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రముఖులు, భక్తులు మరియు ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు స్వేచ్ఛగా ప్రయాణం

## --దివ్యాంగ శక్తి పథకాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే.





తిరుపతి క్రైమ్ బ్యూరో, పెన్ పవర్, మార్చి 18. రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన దివ్యాంగ శక్తి పథకాన్ని జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్లు తిరుపతి శాసనసభ్యులు ఆరణి శ్రీనివాసులు ప్రారంభించారు. బుధవారం ఉదయం స్థానిక అలిపిరి బస్ డిపో నందు ఏర్పాటు చేసిన దివ్యంగ శక్తి కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్, తిరుపతి శాసనసభ్యులు అరణి శ్రీనివాసులు, తుడా చైర్మన్ దివాకర్ రెడ్డి, క్లీన్ అండ్ గ్రీన్ బ్యూటిఫికేషన్ చైర్‌పర్సన్ సుగుణమ్మ, టీటీడీ బోర్డు సభ్యులు భాను ప్రకాశ్ రెడ్డి, శాప్ చైర్మన్ రవి నాయుడు, హస్తకళాభివృద్ధి చైర్మన్ పసుపులేటి హరిప్రసాద్, యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, వన్నె కుల క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ సి.ఆర్. రాజన్, నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ సదాశివమ్ లతో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. దివ్యాంగులకు స్వేచ్ఛగా ప్రయాణం, సమాజంలో భాగస్వామ్యం, జీవన ప్రమాణాల మెరుగుదల కల్పించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఇందులో భాగంగా నేడు మన రాష్ట్ర ముఖ్యమంత్రి గారి ఆధ్వర్యంలో ఈ పథకం ప్రారంభమైందని, జిల్లాలో ఈ కార్యక్రమాన్ని విస్తృతంగా అమలు చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. దివ్యాంగులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, ఇతర రాష్ట్రాల్లో లేని విధంగా నెలకు రూ.6 వేలు పెన్షన్, మంచానికే పరిమితమైన వారికి రూ.15 వేలు వరకు పెన్షన్ అందిస్తున్నామని తెలిపారు. జిల్లాలోనే 30 వేలకు పైగా మంది ఈ పథకం ద్వారా లబ్ధి పొందుతున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగులకు ఏపీఎస్ఆర్టీసీ ద్వారా పల్లె వెలుగు, అల్ట్రా పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్, సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడం జరిగిందని 40% పైగా వికలాంగత కలిగిన వారు ఈ సదుపాయాన్ని వినియోగించుకోవచ్చన్నారు. జిల్లాలో 5385 మంది పి.హెచ్.సి పాసులు ఉన్న దివ్యాంగులు ఉన్నారని ఈ పథకం అమలు ద్వారా దివ్యాంగులకు సంవత్సారానికి రూ. 12 కోట్ల 78 లక్షలు ఆదాయం చేకూరనున్నదని తెలిపారు. సప్తగిరి, అల్ట్రా డీలక్స్ వంటి కొన్ని సేవల్లో 50% రాయితీ కూడా అందుబాటులో ఉంటుందని వివరించారు. అవసరమైన వారికి సహాయకులకు కూడా 50% రాయితీ వర్తిస్తుందని తెలిపారు. బస్సు ప్రయాణ సమయంలో దివ్యాంగులకు సౌకర్యం కల్పించేందుకు డ్రైవర్లు, కండక్టర్లు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ర్యాంపుల వినియోగం, ప్రత్యేక సీట్ల కేటాయింపు, ఎక్కడం-దిగడంలో సహాయం వంటి అంశాల్లో సిబ్బంది సున్నితంగా వ్యవహరించాలన్నారు. పిడబ్ల్యూడీ కార్డు పొందేందుకు సదరం సర్టిఫికేట్ ఆధారంగా సులభ విధానాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. బస్టాండ్లలో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి నమోదు, సహాయం అందించాలన్నారు. జిల్లాలో ఇటీవల నిర్వహించిన ప్రత్యేక శిబిరాల్లో దివ్యాంగుల అవసరాలు గుర్తించి, అవసరమైన ఉపకరణాల కోసం అంచనాలు పూర్తి చేసినట్లు తెలిపారు. మే-జూన్ నెలల్లో వీటిని పంపిణీ చేయనున్నట్లు వెల్లడించారు. రాష్ట్రంలోనే తొలిసారిగా చిత్తూరు-తిరుపతి జిల్లాల్లో ఈ కార్యక్రమాన్ని సమగ్రంగా అమలు చేస్తున్నామని చెప్పారు. దివ్యాంగులపై అవగాహన పెంపొందించేందుకు "వికలాంగులు" అనే పదం స్థానంలో "దివ్యాంగులు" అనే గౌరవప్రద పదాన్ని వినియోగిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను అర్హులైన ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఇంకా అర్హత ఉన్న వారు సదరం సర్టిఫికేట్ పొందాలని, తప్పుదోవ పట్టించే వ్యక్తులను నమ్మవద్దని కలెక్టర్ తెలిపారు.

తిరుపతి ఎం.ఎల్. ఏ ఆరణి శ్రీనివాసులు.....

ఎన్నికల్లో ఇచ్చిన మాటకు కట్టుబడి రాష్ట్ర ముఖ్యమంత్రి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని అన్నారు . తిరుపతి నియోజకవర్గంలో దాదాపు చాలామంది దివ్యాంగులు ఉన్నారనీ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రారంభించిన దివ్యాంగులకు ఉచిత బస్సు సౌకర్యం కార్యక్రమం వీరికి ఎంతగానో ఉపయోగపడనున్నదని అన్నారు. మన జిల్లాలో పది డిపోల బస్సుల్లో ఇప్పటికే 307 బస్సులలో మహిళలకు ఉ చితంగా ప్రయాణిస్తున్నారనీ, అలాగే దివ్యాంగులకు కూడా మరో 327 బస్సులు కూడా ఉచితంగా ప్రయాణించేందుకు ఏర్పాటు చేస్తున్నామని, దీని ద్వారా సుమారుగా 600 బస్సులలో దివ్యాంగులకు ఉచిత ప్రయాణ వసతి కల్పించే దిశగా మన రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేస్తోందన్నారు. దివ్యాంగులతో పాటుగా వారి సహాయకులు కూడా టికెట్టులో 50 శాతం రాయితీ ఇస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడశీ మంచి విషయమని అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక ఇప్పటికే స్త్రీ శక్తి పథకంతో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం ప్రవేశ పెట్టగా ఇప్పుడు దివ్యాంగులకు ఉచితంగా ప్రయాణించే సౌకర్యం కల్పించిందని తెలిపారు. రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం పలు పథకాలు అమలు చేస్తున్న మన రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు అనంతరం జిల్లా కలెక్టర్ స్థానిక ఎం.ఎల్.ఎ, ఇతర ప్రజాప్రతినిధులతో కలసి జిల్లాలో దివ్యంగ శక్తి పథకాన్ని జండా ఊపి ప్రారంభించారు. ఆర్డినరి, ఎక్స్ ప్రస్ బస్సులలోని దివ్యాంగ ప్రయాణికులకు ఉచిత బస్ టికెట్ లను అందించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ రిజనల్ మేనేజర్ జగదీష్,నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ బ్లైండ్ జనరల్ సెక్రెటరీ విజయ శేఖర్ రెడ్డి, నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ బ్లైండ్ రాష్ట్ర అధ్యక్షులు ప్రసాద్, పిడబ్ల్యుడి ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుబ్రహ్మణ్యం, ఆంధ్రప్రదేశ్ శారీరక దివ్యంగా ఉద్యోగ సంక్షేమ సంఘం నాయకులు ప్రకాష్, ప్రజా ప్రతినిధులు, ఆర్టీసీ సిబ్బంది, దివ్యాంగుల సంఘ నాయకులు, దివ్యాంగులు తదితరులు పాల్గొన్నారు.


# రైతులు దళారుల మాటలు నమ్మి మోసపోవద్దు

## సొసైటీ డైరెక్టర్, మండల టిడిపి నాయకుడు మధుసూదన్ రెడ్డి



కావలి ఆర్ సి ఇంచార్జ్ పెన్ పవర్ మార్చ్ 18 రైతులు దళారుల మాటలు నమ్మకుండా కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యమును అమ్ముకొని ప్రభుత్వం కల్పించిన గిట్టుబాటు ధరను పొందాలని జలదంకి మండల సొసైటీ డైరెక్టర్, టిడిపి నాయకుడు ముచ్చాల మధుసూదన్ రెడ్డి రైతులకు సూచించారు. మండల కేంద్రమైన జలదంకిలో బుధవారం మధుసూదన్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2025-26 సీజన్ కు సంబంధించి కనీస మద్దతు ధర పుట్టి గ్రేడ్ ఏ రకానికి రూ. 20,306, సాధారణ రకానికి రూ. 20136 గా ప్రభుత్వం మద్దతు ధరను నిర్ణయించడం జరిగిందన్నారు. రైతులందరూ తమ ధాన్యాన్ని దళారులకు కాకుండా కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి ప్రభుత్వం కల్పిస్తున్న మద్దతు ధరను పొందాలన్నారు. దళారులు అధిక ధరలు ఇస్తామంటే నమ్మి మోసపోవద్దని హెచ్చరించారు. రైతులు నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ధాన్యాన్ని తీసుకువచ్చి కనీసమద్దతు ధరను పొందాలన్నారు. రైతులు ధాన్యాన్ని తేమశాతం 17 ఉండేవిధంగా చూసుకోవాలని సూచించారు గత ప్రభుత్వం రైతుల కష్టాలు పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. అటువంటి దయనీయ పరిస్థితులు రానివ్వకూడదని కూటమి ప్రభుత్వం మద్దతు ధర ప్రకటించిందని అన్నారు. గత ప్రభుత్వంలా కాకుండా మిల్లులకు ధాన్యం తోలిన 24 గంటల్లోపే రైతు ఖాతాలో నగదు జమ చేయడం జరుగుతుందన్నారు. కొనుగోలు కేంద్రాల్లో ఏమైనా సమస్యలు ఉన్నట్లయితే వ్యవసాయ, రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకువస్తే తక్షణమే పరిష్కరిస్తారని అన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# మాజీ మంత్రి పిఏలు అరెస్ట్.




తిరుపతి క్రైమ్ బ్యూరో,పెన్ పవర్,మార్చి 18. మదనపల్లి ఆర్డీవో కార్యాలయంలో జరిగిన ఫైళ్ల దగ్ధం కేసులో మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పీఏ లను సిఐడి పోలీసులు అరెస్టు చేశారు. బుధవారం మధ్యాహ్నం చంద్రగిరి మండలంలోని హైవే టోల్ ప్లాజా వద్ద పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పిఏ మునితుకారాం, వి.మాధవరెడ్డి లను అరెస్ట్ చేశారు. తిరుపతి సిఐడి డి.ఎస్.పి వేణుగోపాల్ ఆధ్వర్యంలో కొనసాగిన అరెస్టు వ్యవహారంలో నిందితులను ఇరువురిని సిఐడి కార్యాలయానికి తరలించి విచారిస్తున్నారు. అరెస్టు చేసిన వారిని విచారణ పూర్తి చేసి గురువారం చిత్తూరు సిఐడి కోర్టులో ప్రవేశపెట్టనున్నట్లు తెలుస్తోంది. అయితే పూర్తి విషయాలను అధికారులు వెల్లడించలేదు.

# ఇంద్రకీలాద్రిపై కనకదుర్గమ్మ దర్శనం -- రాష్ట్ర శ్రేయస్సు, ప్రజాసంక్షేమం కోసం ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి భక్తి ప్రార్థనలు





శ్రీకాళహస్తి, పెన్ పవర్ ,మార్చి,18 : శ్రీకాళహస్తి నియోజకవర్గ ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి విజయవాడలోని పవిత్ర ఇంద్రకీలాద్రిపై కొలువై ఉన్న జగన్మాత శ్రీ కనకదుర్గమ్మ ఆలయాన్ని భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థించారు. అలాగే సమాజంలో శాంతి, సామరస్యాలు నెలకొనాలని ఆకాంక్షించారు. అభివృద్ధి పథంలో ముందుకు సాగుతున్న శ్రీకాళహస్తి నియోజకవర్గం మరింత వేగంగా అభివృద్ధి చెందాలని, ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలు విజయవంతం కావాలని అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు. ఈ దర్శనం సందర్భంగా ఆలయ వేద పండితులు ఆశీర్వచనాలు అందించగా, ఆలయ అధికారులు సంప్రదాయబద్ధంగా తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, అమ్మవారి కరుణాకటాక్షాలతో రాష్ట్రం అన్ని రంగాల్లో పురోగతి సాధించాలని, ప్రజలందరికీ శుభాలు కలగాలని ఆకాంక్షించారు. జగన్మాత కనకదుర్గమ్మ తల్లి దయతో ప్రజలపై ఎల్లప్పుడూ చల్లని కరుణాకటాక్షాలు ఉండాలని కోరుకుంటూ, ఈ దర్శనం తనకు ఆధ్యాత్మిక ఆనందాన్ని కలిగించిందని ఎమ్మెల్యే తెలిపారు.

# సీపీఐ గూడూరు నియోజకవర్గ సహాయ కార్యదర్శిగా షేక్ జమాలుల్లా ఎంపిక






గూడూరు, పెన్ పవర్, మార్చి,18: భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) నియోజకవర్గ సహాయ కార్యదర్శిగా షేక్ జమాలుల్లా ఎంపికయ్యారు. బుధవారం గూడూరు పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో నిర్వహించిన నియోజకవర్గ సమితి సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి అరిగెల నాగేంద్ర సాయి మాట్లాడుతూ, జమాలుల్లా ఎన్నో ప్రజా ఉద్యమాలకు నాయకత్వం వహించారని, ఆయన సేవలు పార్టీ బలోపేతానికి ఎంతో దోహదపడతాయని తెలిపారు. కొత్త బాధ్యతల్లోనూ ఆయన అదే ఉత్సాహంతో పనిచేయాలని ఆకాంక్షిస్తూ అభినందనలు తెలిపారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన షేక్ జమాలుల్లా మాట్లాడుతూ, గూడూరు నియోజకవర్గంలో సీపీఐను మరింత బలోపేతం చేయడానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తామని అన్నారు. సీనియర్ నాయకులతో సమన్వయం చేసుకుంటూ జిల్లా, రాష్ట్ర స్థాయి పార్టీ పిలుపునిచ్చే ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేస్తామని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సీహెచ్. ప్రభాకర్, నియోజకవర్గ కార్యదర్శి జీ. శశికుమార్, చిల్లకూరు మండల కార్యదర్శి గుండాల రమేష్, పట్టణ కన్వీనర్ వై. సునీల్, ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి కే. నారాయణ, బీకేఎంయూ నియోజకవర్గ కార్యదర్శి ఎన్. శ్రీనివాసమూర్తి, మున్సిపల్ యూనియన్ నాయకుడు రాఘవయ్య, ముఠా వర్కర్స్ యూనియన్ నాయకుడు పెంచలయ్య, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు మీరా, గౌస్ భాయ్, యాకోబు తదితరులు పాల్గొన్నారు.

# మోడీది రాక్షస పరిపాలన : షర్మిల



పద్మనాభం : పెన్ పవర్, మార్చి, 18: ప్రధానమంత్రి మోడీ రాక్షస పాలన సాగిస్తున్నారని పిసిసి అధ్యక్షులు వైఎస్.షర్మిల ఆరోపించారు. ఉపాధి హామీ పథకం పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ చేపట్టిన కార్యక్రమంలో భాగంగా బుధవారం మండలంలోని కోరాడ గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ఉంటేనే రాజ్యాంగం ఉంటుందన్నారు. ఎంతోమంది జీవనోపాధి పొందుతున్న ఉపాధి హామీ పథకాన్ని కేంద్రంలోని మోడీ ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందన్నారు. గతంలో ముఖ్యమంత్రిగా చేసిన తన తండ్రి వైఎస్.రాజశేఖరెడ్డి బడుగు బలహీన వర్గాలు, మధ్యతరగతి కుటుంబాలు ఎన్నో అవకాశాలు కల్పించారని గుర్తుచేశారు. అటువంటి పాలన మరలా మన రాష్ట్రంలో రావాలంటే కాంగ్రెస్ పార్టీని గెలిపించుకోవాల్సిన అవసరముందన్నారు. చంద్రబాబు, జగన్మోహన్‌రెడ్డి పరిపాలనలో రూ.12 లక్షల కోట్ల అప్పులు పెరిగిపోయాయని తెలిపారు. కోరాడ గ్రామంలో 1984లో ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చారని, అవి నేడు శిథిలావస్థకు చేరుకున్నాయని, దళిత కుటుంబాల వారు మృతిచెందితే శ్మశానానికి తీసుకెళ్లేందుకు రహదారి లేదని షర్మిల దృష్టికి తీసుకెళ్లారు. తెలుగుదేశం ప్రభుత్వంలో రైతులకు యూరియా దొరకడంలేదని రైతు కె.సత్యనారాయణ చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు అశ్విని వర్మ, భీమిలి కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త సవరవిలు రామకృష్ణ, నాయకులు సత్యారెడ్డి, జెడి. సేలం, ఎం.వీర వెంకట సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# చిల్లకూరులో రెవెన్యూ అధికారుల కొరత -- ప్రజలకు ఇబ్బందులు

## తక్షణమే తహసీల్దార్, డిప్యూటీ తహసీల్దార్ నియామకం చేయాలి: ఎల్వీ సుబ్బయ్య



గూడూరు, పెన్ పవర్,మార్చి ,18: గూడూరు నియోజకవర్గంలోని చిల్లకూరు మండలంలో రెవెన్యూ శాఖలో అధికారుల కొరత కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఎల్వీ సుబ్బయ్య తెలిపారు. గత మూడు నెలలుగా తహసీల్దార్, డిప్యూటీ తహసీల్దార్ పోస్టులు ఖాళీగా ఉండటంతో కార్యాలయ పనులు సక్రమంగా సాగడం లేదని అన్నారు. భూ వివాదాలు, రికార్డుల సవరణలు, ధృవపత్రాల జారీ వంటి పనులు ఆలస్యమవుతున్నాయని, ముఖ్యంగా విద్యార్థులు, రైతులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. వెంటనే ఈ పోస్టులను భర్తీ చేసి ప్రజలకు సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి, రెవెన్యూ శాఖ అధికారులను కోరారు. సమస్య పరిష్కారం కాకపోతే ప్రజలతో కలిసి ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

# దివ్యాంగులకు ఉచిత ప్రయాణ సౌకర్యం ప్రారంభం

## -- శ్రీకాళహస్తి ఆర్టీసీ డిపోలో ఘనంగా 'దివ్యాంగ శక్తి' పథకం ఆవిష్కరణ









శ్రీకాళహస్తి, పెన్ పవర్, మార్చి 18: శ్రీకాళహస్తి ఆర్టీసీ డిపోలో కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'దివ్యాంగ శక్తి' పథకం ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న శ్రీమతి బొజ్జల బృందమ్మ, దివ్యాంగులకు పల్లె వెలుగు మరియు ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆర్‌డీఓ మరియు కూటమి నాయకులు పాల్గొని, ప్రభుత్వం తీసుకువచ్చిన ఈ విశిష్ట పథకం ద్వారా దివ్యాంగుల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని తెలిపారు.

సామాజిక న్యాయం, సమాన అవకాశాలు కల్పించడంలో ఈ పథకం కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. అనంతరం బొజ్జల బృందమ్మ స్వయంగా బస్సులో ప్రయాణించి దివ్యాంగులతో ముచ్చటించారు. వారికి అందుతున్న సౌకర్యాలపై వివరాలు తెలుసుకుని, ఎటువంటి ఇబ్బందులు లేకుండా సేవలు అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

దివ్యాంగుల సంక్షేమం కోసం ప్రభుత్వం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని ఆమె స్పష్టం చేశారు. ప్రతి సామాన్యుడికి, ముఖ్యంగా దివ్యాంగులకు సంక్షేమ ఫలాలు చేరవేయడం కూటమి ప్రభుత్వ ధ్యేయమని నాయకులు పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమం స్థానికంగా విశేష స్పందనను రాబట్టింది.

# ప్రజలకు పరాభవ నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు

## ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి



నెల్లూరు పెన్ పవర్ మార్చి 18. శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది సందర్భంగా నెల్లూరు జిల్లా ప్రజానీకానికి, కూటమి నాయకులకు, కార్యకర్తలకు నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. షడ్రుచుల సమ్మేళనంతో ప్రారంభమయ్యే ఈ పర్వదినం.. ప్రతి ఇంట సిరిసంపదలు, ఆయురారోగ్యాలు, సుఖశాంతులు తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు. పండుగలు, ఆచార వ్యవహారాలు, సంస్కృతి మన జీవన విధానాన్ని సజీవంగా ఉంచుతాయన్నారు. ఉగాది పర్వదినం సందర్భంగా ప్రజలకు ఆ భగవంతుడు అష్టైశ్వర్యాలు ప్రసాదించాలని, దేవుడి దీవెనలతో అన్ని విషయాల్లో విజయం సిద్ధించాలన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశీస్సులతో, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మంత్రి నారాలోకేష్ సారధ్యంలో రాష్ట్ర ర్వతోముఖాభివృద్ధి సాధించాలని, ప్రజల జీవితాలు కళకళలాడాలని ఆయన ఆకాంక్షించారు.

# ఏనుగు దంతాల స్మగ్లర్ అరెస్ట్.



తిరుపతి క్రైమ్ బ్యూరో, పెన్ పవర్, మార్చి 18. అక్రమంగా ఏనుగు దంతాలను ఇంటిలో ఉంచుకున్న ఓ వ్యక్తిని తిరుపతి జిల్లా చామల్ రేంజ్ ఫారెస్ట్ అధికారులు అరెస్ట్ చేశారు. నిందితుడు వద్ద నుండి రెండు ఏనుగు దంతాలను స్వాధీనం చేసుకున్నారు. ఫారెస్ట్ అధికారుల వివరాల మేరకు..... చంద్రగిరి మండలం, భీమవరం పంచాయతీలోని హరిజనవాడలో నివసిస్తున్న శివకుమార్ ఇంటిలో ఏనుగుల దంతాలు ఉన్నట్లు ఫారెస్ట్ అధికారులకు రహస్య సమాచారం అందింది. దీంతో ఫారెస్ట్ అధికారులు 20 మంది ఒకేసారి గ్రామంలో ఉన్న శివకుమార్ ఇంటిపై సోదాలు నిర్వహించి ఏనుగు దంతాలతో పాటు అతడిని ఆధీనంలోకి తీసుకొని ఫారెస్ట్ కార్యాలయానికి తరలించి విచారించారు. విచారణలో మరో వ్యక్తి ప్రమేయం ఉన్నట్లు గుర్తించారు అయితే పరారీలో ఉన్న వ్యక్తిని పట్టుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. పట్టుబడ్డ శివకుమార్ పై ఫారెస్ట్ ఆక్ట్ కింద కేసు నమోదు చేసి కోర్టు యందు హాజరు పరచి రిమాండ్ కు తరలించారు.

# దివ్యాంగులతో కలెక్టర్ ప్రయాణం



నెల్లూరు పెన్ పవర్ మార్చి 18. నెల్లూరు జిల్లాలో దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించే దివ్యాంగల శక్తి పథకం ప్రారంభమైంది నెల్లూరు ఆర్టీసీ బస్టాండ్ లో కలెక్టర్ హిమాన్ష శుక్ల మేయర్ సుజాత ఆర్టీసీ జోన్‌ల చైర్మన్ సన్నపురెడ్డి సురేష్ రెడ్డి రిబ్బన్ కట్ చేసి బస్సును ప్రారంభించారు దివ్యాంగులతో కలిసి కొంత దూరం ప్రయాణం చేశారు

# రంజాన్ తోఫా పంపిణీ వేమిరెడ్డి దంపతులు







బుచ్చిరెడ్డిపాలెం పెన్ పవర్ మార్చి 18. వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిసహకారం తో పెనుబల్లి గ్రామంలో ఉన్న అక్బరియా మసీదు, మస్జిద్ ఏ ఉమర్ రెండు మసీదులలో ఉన్న ఇమామ్ లు మౌజాన్ లకు రంజాన్ తోఫా అందించడం జరిగింది. పై కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు ఉప్పల మహేంద్ర, రియాజ్, సలీం, నజీర్,జమీర్, గోపాల్, సుబ్బయ్య, అనిల్ తదితరులు పాల్గొన్నారు

# మహిళలకు శిక్షణ ధ్రువపత్రాలు

తగరపువలస : పెన్ పవర్, మార్చి, 18: భీమునిపట్నం మండలం దివీస్ లేబొరేటరీ యాజమాన్యం నిర్వహించిన స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లో శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు బుధవారం ధ్రువీకరణ పత్రాలు అందించారు. గ్రామీణ మహిళల సాధికారత పెంపొందించడంలో వివిధ రకాల ఉపాధి అవకాశాలను పొందే విధంగా పలు రంగాల్లో ఉచితంగా శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇటీవల కాలంలో బ్యూటిషన్ కోర్సులో 58 మంది 90 రోజులపాటు, టైలరింగ్‌లో 46 మంది 60 రోజులు, మగ్గం అల్లికల తయారీలో 16 మంది 90 రోజులు శిక్షణను విజయవంతంగా పూర్తిచేసుకున్నారు. శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు సర్టిఫికెట్లు, టూల్ కిట్లును దివీస్ జనరల్ మేనేజర్ వైఎస్.కోటేశ్వరరావు, డిప్యూటీ జనరల్ మేనేజర్ పి.జగదీష్ అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన జీవనోపాధి పెంపొందించే విధంగా ఈ శిక్షణా కార్యక్రమాలు ఉపయోగపడతాయన్నారు. నేర్చుకున్న విషయాలను ఇక్కడితో వదిలేయకుండా ఉపాధి అవకాశాలను మెరుగుపరుచుకోవాలని మహిళలకు సూచించారు.

# 300 నిరుపేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ కిట్ల పంపిణీ,

## సమాజసేవే మా లక్ష్యం: షేక్ షబ్బీర్




గూడూరు, పెన్ పవర్, మార్చి,18: పవిత్ర రంజాన్ పండుగను ప్రతి ఒక్కరూ ఆనందంగా జరుపుకోవాలనే లక్ష్యంతో ఈద్గాహ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 300 నిరుపేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫా కిట్లను పంపిణీ చేశారు. గూడూరు పట్టణంలోని దర్గా వద్ద నిర్వహించిన ఈ కార్యక్రమంలో 13 రకాల వస్తువులతో కూడిన కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు షేక్ షబ్బీర్ మాట్లాడుతూ, సమాజసేవే తమ ప్రధాన లక్ష్యమని, ప్రతి సంవత్సరం ఇదే విధంగా నిరుపేదలకు సహాయం చేస్తున్నామని తెలిపారు. కొంతమంది అర్హుల ఇళ్ల వద్దకే వెళ్లి కిట్లను అందజేసినట్లు చెప్పారు. ఉపాధ్యక్షుడు షఫీ మౌలానా మాట్లాడుతూ, రంజాన్ మాసంలో ఉపవాసాలు, నమాజ్‌లతో పాటు దానధర్మాలు చేయడం ఎంతో ముఖ్యమని, నిరుపేదలకు సహాయం చేయడం ద్వారా పండుగ ఆనందాన్ని పంచుకోవచ్చని పేర్కొన్నారు. భవిష్యత్తులో మరింత మంది పేదలకు సహాయం చేసే అవకాశం కలగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి యస్దాని, కోశాధికారి నయీమ్, సంయుక్త కార్యదర్శి పి.ఆర్.కే మున్నా, సభ్యులు ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య పాఠశాలలో ముందస్తు ఉగాది--రంజాన్ వేడుకలు ఘనంగా



శ్రీకాళహస్తి , పెన్ పవర్, మార్చి, 18 : స్థానిక శ్రీరామ్ నగర్ కాలనీలోని శ్రీ చైతన్య పాఠశాలలో ముందస్తు ఉగాది మరియు రంజాన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు రంగురంగుల దుస్తులతో ఉత్సాహంగా పాల్గొని పండుగ వాతావరణాన్ని సృష్టించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ఎ. రూపాదేవి మాట్లాడుతూ ఉగాది మరియు రంజాన్ పండుగల ప్రాముఖ్యతను వివరించారు. భారతీయ సంస్కృతిలో భిన్నత్వంలో ఏకత్వం అనే గొప్ప భావనను ఈ వేడుకలు ప్రతిబింబిస్తాయని, అన్ని మతాల మధ్య పరస్పర గౌరవం మరియు స్నేహభావం అవసరమని ఆమె పేర్కొన్నారు. రెండు ముఖ్యమైన పండుగలను ఒకే వేదికపై జరపడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచిందన్నారు. ఏజీఎం సురేష్ మాట్లాడుతూ మతం కన్నా మానవత్వమే ముఖ్యమని, ఉగాది కొత్త ఆశలను నింపే పండుగ కాగా రంజాన్ మనసుకు ప్రశాంతతను అందించే పండుగ అని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో సాంఘిక ఐక్యతను పెంపొందిస్తాయని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జులు వాసంతి, కల్పనతో పాటు ప్రీ-ప్రైమరీ ఉపాధ్యాయులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

# ఉగాది--రంజాన్ వేడుకల్లో ఐక్యత సందేశం... చిన్నారుల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి




శ్రీకాళహస్తి,పెన్ పవర్,మార్చి,18 : శ్రీకాళహస్తి పట్టణంలోని సిద్ధార్థ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్‌లో బుధవారం ముందస్తు ఉగాది, రంజాన్ పండుగలను విద్యార్థులు, ఉపాధ్యాయులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సంప్రదాయ తెలుగు దుస్తుల్లో పాల్గొని కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. కార్యక్రమంలో భాగంగా "హిందూ--ముస్లిం భాయి భాయి" అనే నినాదంతో బ్రాహ్మణులు, ముస్లింలు ఒకరికొకరు ఉగాది, రంజాన్ శుభాకాంక్షలు చెప్పుకునే సన్నివేశాన్ని విద్యార్థులు అద్భుతంగా ప్రదర్శించి అందరినీ ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ, భారతదేశం అనేక మతాలు, సంప్రదాయాల సమ్మేళనం అని, అన్ని మతాలు ఒక్కటేనని తెలియజేశారు. సమాజంలో అందరూ కలిసిమెలిసి, సోదరభావంతో జీవించాలని సూచించారు. అనంతరం విద్యార్థులు ఉగాది పచ్చడి, అష్ (గంజి)లను ఒకరితో ఒకరు పంచుకుంటూ పండుగ ఆనందాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల బోధనా సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# తెలుగు వారి తొలి పండగ ఉగాది శుభాకాంక్షలు తెలిపిన వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి



కోవూరు పెన్ పవర్ మార్చి 18. కోవూరు నియోజకవర్గ ప్రజానీకానికి శ్రీ పరాభవ నామ సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి తెలుగు వారి తొలి పండుగ ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని కోవూరు నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి శ్రీ పరాభవ నామ సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ శుభ సందర్భాన్ని పురస్కరించుకుని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆమె ప్రత్యేకంగా నూతన సంవత్సర శుభాకాంక్షలు అందజేశారు. షడ్రుచుల సమ్మేళనమైన ఉగాది పచ్చడి జీవితంలోని కష్టసుఖాలను సమానంగా స్వీకరించాలని మనకు బోధిస్తుందని ఈ నూతన సంవత్సరంలో నియోజకవర్గ ప్రజలందరి జీవితాల్లో కొత్త వెలుగులు నిండాలని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ఆకాంక్షించారు. చంద్రబాబు నాయుడు అనుభవం, పవన్ కళ్యాణ్ పట్టుదల, మరియు లోకేష్ దూరదృష్టితో కూటమి ప్రభుత్వ పాలనలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకుపోతోందన్నారు. కోవూరు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ఆదర్శవంతంగా తీర్చిదిద్దడమే తన ప్రధాన ధ్యేయమని రైతులు, కార్మికులు, మహిళలు మరియు యువత సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి పేర్కొన్నారు. పరాభవ నామ సంవత్సరంలో ప్రకృతి కరుణించి సమృద్ధిగా వర్షాలు కురిసి, పంటలు బాగా పండాలని ప్రజలు ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ఈ సందర్భంగా ఆకాంక్షించారు.

# సోమిరెడ్డి కబ్జా చేసిన ప్రభుత్వ భూమిని పరిశీలించిన కాకాణి





నెల్లూరు పెన్ పవర్ మార్చి 18. శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, సర్వేపల్లి నియోజకవర్గం, మనుబోలు మండలం, కాగితాల పూరు రోడ్డు లోని జాతీయ రహదారి ఆనుకొని ఉన్న సోమిరెడ్డి కబ్జాకు గురైన బండేపల్లి రెవెన్యూ, సర్వే నంబర్ 434–లా లోని 4.28 ఎకరాల ప్రభుత్వ భూమిని రైతులు, వైఎస్ఆర్ సీపీ నాయకులతో కలిసి పరిశీలించిన మాజీ మంత్రి ఉమ్మడి నెల్లూరు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు "డా" కాకాణి గోవర్ధన్ రెడ్డి 100 కోట్ల రూపాయల ప్రభుత్వ భూమిని కాజేసేందుకు స్కెచ్ వేసిన సోమిరెడ్డి సోమిరెడ్డి స్కెచ్ లో భాగంగా సర్వే నంబర్ 434–లా లోని 4.28 ఎకరాల ప్రభుత్వ భూమిని, కబ్జా చేసి ఫెన్సింగ్ వేశాడు ఫెన్సింగ్ వేసిన భూమి ప్రభుత్వ భూమే అని ప్రకటించిన తహసిల్దార్ ను బదిలీ చేయించాడు జాతీయ రహదారిని ఆనుకుని ఉన్న 100 కోట్ల రూపాయల విలువచేసే 40 ఎకరాల ప్రభుత్వ భూమిని ఒక పథకం ప్రకారం కాజేసేందుకు కుట్ర పన్నాడు పాత జిపిఏతో ప్రభుత్వ భూమిని ఆక్రమించి రిజిస్ట్రేషన్ చేయాలని సోమిరెడ్డి చూస్తున్నాడు

# ఎస్ఇ వద్దకు దాడి పంచాయితీ!



కడప. పెన్ పవర్, మార్చి, 18:ఇరిగేషన్ రెగ్యులర్ డివిజన్‌లో డివిజనల్ ఇంజినీర్, జూనియర్ అసిస్టెంట్ పరస్పరదాడి పంచాయితీ ఇరిగేషన్ సర్కిల్ సూపరింటెండెంట్ ఎస్.అబ్దుస్‌సమీ దగ్గరికి చేరింది. మంగళవారం సాయంత్రం ఇరిగేషన్ రెగ్యులర్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ కార్యాలయంలో డిఇ, జూనియర్ అసిస్టెంట్ బిల్లుల అప్‌లోడ్ విషయమై పరస్పరం భౌతిక దాడికి పాల్పడిన సంగతి అందరికీ తెలిసిందే. బుధవారం ఉదయం ఇరిగేషన్ ఇంజినీర్ల సంఘం నల్లరిబ్బన్ ధరించి నిరసన తెలిపింది. అనంతరం డివిజనల్ ఇంజినీర్‌పై జూనియర్ అసిస్టెంట్ భౌతిక దాడి చేయడం ఇంజినీరింగ్ వృత్తి గౌరవంపైనే దాడి జరిందని భావిస్తున్నామని, దాడికి పాల్పడిన జూనియర్ అసిస్టెంట్‌ను సస్పెన్షన్ చేయాలని కోరుతూ ఇరిగేషన్ సర్కిల్ ఎస్‌ఇని కలిసి వినతిపత్రం అందజేసింది. కఠినచర్యలు తీసుకోని పక్షంలో అవసరమైతే పెన్‌డౌన్ చేయడానికి సిద్ధంగా ఉన్నామని, ఇఎన్‌సికి ఇంజినీర్ల సంఘం రాష్ట్ర యూనియన్ తరుపున వినతి పత్రం అందజేస్తామని పేర్కొనడం తీవ్రతకు అద్దం పట్టింది. అనంతరం దాడి ఘటన పూర్వాపరాలతోపాటు జూనియర్ అసిస్టెంట్ గతంలో సహచర ఉద్యోగులపై దాడులకు పాల్పడిన ఘటనలు, వాగ్యుద్ధాలకు పాల్పడిన ఘటనల్ని వివరించింది. గతంలో సహచర ఉద్యోగులపై దాడికి పాల్పడిన ఘటనల తీరుతెన్నుల్ని వివరించినట్లు సమాచారం. ఎస్‌ఇ ఎస్.అబ్దుస్‌సమీ స్పందించి ఇరిగేషన్ రెగ్యుల్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ చెంద్రాయుడు, ఎన్‌జిఒ సంఘం జిల్లా అధ్యక్షులు బి.ఎన్.శ్రీనివాసులను పిలిపించుకుని దాడికి దారి తీసిన కారణాలు ఏమిటని ఆరా తీశారు. దాడి ఘటనకు సంబంధించిన పూర్వాపరాలను విచారించి నివేదికను అందజేయాలని ఆదేశించారు. అనంతరం ఎన్‌జిఒ సంఘం జిల్లా అధ్యక్షులు బి.ఎన్.శ్రీనివాసులు స్పందించి జూనియర్ అసిస్టెంట్‌ను సంప్రదించడానికి ప్రయత్నించగా అందుబాటులోకి రాలేదని, ప్రస్తుతం ఏమి చేయాలో తెలియడం లేదని పేర్కొనడం గమనార్హం. అనంతరం ఇరిగేషన్ సర్కిల్ ఎస్‌ఇని సంప్రదించగా ప్రొసీజర్ మేరకు ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్‌కు దాడి ఘటనపై నివేదిక ఇవ్వాలని మెమో జారీ చేశామని తెలిపారు. ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ అందజేసిన నివేదిక ఆధారంగా ముందుకెళ్తామని పేర్కొనడం గమనార్హం.

# ఆర్‌ఎంపి వైద్యం వికటించి వృద్ధుడు మృతి -- నకిలీ డాక్టర్ పరార్

బైరెడ్డిపల్లి (చిత్తూరు) : పెన్ పవర్, మార్చి, 17: బైరెడ్డిపల్లి మండల కేంద్రంలో ఓ ఆర్‌ఎంపీ డాక్టర్ వద్ద వైద్యం వికటించి వృద్ధుడు మఅతి చెందిన ఘటన స్థానికంగా కలకలం రేపింది. ఘటన అనంతరం ఆ డాక్టర్ తన క్లినిక్‌ను మూసివేసి పరారైనట్లు స్థానికులు తెలిపారు. మండలానికి చెందిన కడతట్లపల్లి గ్రామంకు చెందిన సిద్ధప్ప (63) అనే వృద్ధుడు అనారోగ్యంతో మండల కేంద్రంలోని కడప నాత్తం రూట్ లోని ఆర్‌ఎంపీగా పనిచేస్తున్న వ్యక్తి వద్దకు చికిత్స కోసం వెళ్లాడు. వైద్యం చేస్తుండగా అతనికి ఒక్కసారిగా తీవ్ర అస్వస్థత కలిగి మలమూత్రాలు అధికంగా రావడంతో బాత్రూంకి వెళ్లినట్లు సమాచారం. అక్కడికక్కడే అతను కుప్పకూలి మఅతి చెందినట్లు స్థానికులు వెల్లడించారు. గ్రామస్తుల సమాచారం మేరకు ... వృద్ధుడు బైక్ పై గ్రామం నుండి వెళ్లి ఆర్‌ఎంపీ డాక్టర్ వద్దే మఅతి చెందినట్లు తెలిసింది. ఘటన వెలుగులోకి రావడంతో స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. స్థానికుల ఆరోపణల ప్రకారం ... గతంలో కూడా ఈ ఆర్‌ఎంపీ డాక్టర్ వద్ద చికిత్స తీసుకున్న ఇద్దరు వ్యక్తులు మరణించినట్లు ప్రచారం జరిగినప్పటికీ, అధికారులు పట్టించుకోలేదని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. జిల్లా అధికారుల నిర్లక్ష్యం, మామూలు వసూళ్ల కారణంగా ఇలాంటి నకిలీ వైద్యులు నిర్బంధం లేకుండా పనిచేస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇటీవల మండలంలోని ఆర్‌ఎంపీ డాక్టర్లపై పత్రికల్లో వార్తలు వచ్చినప్పటికీ ఉన్నతాధికారులు చర్యలు తీసుకోలేదని స్థానికులు మండిపడ్డారు. ఇలాంటి నిర్లక్ష్యంతో ఇంకా ఎంతమంది ప్రాణాలు బలవుతాయోనని ప్రజలు ఆందోళన వ్యక్తం



చేస్తున్నారు. ఈ విధంగా జరిగిన కొన్ని సంఘటనలను గుర్తించి ఉన్నత అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఆర్‌ఎంపీ లుగా చలామణీ అవుతున్న నకిలీ డాక్టర్లపై విచారణ చేపట్టి కఠిన చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. దీనిపైన మండల వైద్యాధికారి డాక్టర్ విజరు చంద్రను విచారణ కోరగా ఈ విషయాన్ని జిల్లా అధికారుల దఅష్టికి తీసుకెళతానని తెలియజేశారు.

# 'దివ్యాంగులకు వరం ఉచిత బస్సు ప్రయాణం'

కడప.పెన్ పవర్, మార్చి, 18:ఉగాది కానుకగా ప్రభుత్వం అమలు చేస్తున్న 'దివ్యాంగ శక్తి' పథకం దివ్యాంగుల పాలిట వరమని ఎమ్మెల్యే ఆర్.మాధవి ప్రశంశించారు. బుధవారం ఆర్‌టిసి బస్టాండు ప్రాంగణంలో ఎమ్మెల్యే, జెసి డాక్టర్ నిధి మీనాతోకలిసి 'దివ్యాంగ శక్తి' పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు ఉచిత బస్సు పాసులను అందజేసి 'దివ్యాంగ శక్తి' బస్సులను పచ్చజెండా ఊపి ప్రారం భించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవి మాట్లాడుతూ ప్రభుత్వం దివ్యాం గులకు అపురూపమైన ఉగాది కానుకగా 'దివ్యాంగ శక్తి' పథకాన్ని అమలు చేసి ఆర్‌టిసి బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పించడం అభినదనీ యమన్నారు. ఈ పథకం ద్వారా కూటమి ప్రభుత్వం దివ్యాంగులకు అండగా ఉంటుందని మరోసారి నిరూపించిందని తెలిపారు. కార్యక్రమంలో టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు ఆర్.శ్రీనివాస్‌రెడ్డి, ఆర్‌టిసి ఆర్‌ఎం గోపాల్‌రెడ్డి, డిఎం నిరం జన్, అధికారులు పాల్గొన్నారు. ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్) : పట్టణంలోని ఆర్‌టిసి బస్టాండ్‌లో దివ్యాంగ శక్తి పథకాన్ని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి ప్రారంభించారు. దివ్యాంగులతో కలిసి బస్సులో రాజుపాలెం వరకు ప్రయాణించి వారికి ఎమ్మెల్యే స్వయంగా భోజనాన్ని వడ్డించారు. దివ్యాంగుల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం చారిత్రాత్మక ముందడుగు వేసిందని, దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించే దివ్యాంగ శక్తి పథకాన్ని ఉగాది కానుకగా ప్రభుత్వం నేటి నుండి అమలులోకి తెచ్చిందన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపిపి నంద్యాల రాఘవరెడ్డి, జడ్‌పి సిఇఒ ఓబులమ్మ, రాష్ట్ర షేక్ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ముక్తియార్, రాష్ట్ర వక్ఫ్‌బోర్డు డైరెక్టర్ బేపారి జాకీర్ అహమ్మద్, రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ నల్లబోతుల నాగరాజు, రాష్ట్ర విశ్వ బ్రాహ్మణ సంక్షేమ డైరెక్టర్ శ్రీనివాసాచారి,



డిఎల్‌డిఒ రామాంజనేయులు, ఆర్‌టిసి డిఎం గంగాధర్, ఎంపిడిఒ సూర్యనారాయణరెడ్డి, టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి జబీవుల్లా, కొత్తపల్లె పంచాయతీ సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి, ఇవి సుధాకర్ రెడ్డి, టౌన్ బ్యాంక్ చైర్మన్ బొగ్గుల సుబ్బారెడ్డి పాల్గొన్నారు. చాపాడు (మైదుకూరు): దివ్యాంగ శక్తి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర నీటిపారుదల సంస్థ డైరెక్టర్ అన్నవరం సుధాకర్‌రెడ్డి, కనీస వేతనాల కమిటీ చైర్మన్ దాసరి బాబు తెలిపారు. స్థానిక ఆర్‌టిసి డిపోలో స్పెషల్ ఆఫీసర్, డ్వామా పీడీ ఆది శేషారెడ్డి, టిడిపి నాయకులు పథకాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో మైదుకూరు ఎఎంసి చైర్మన్ రవీంద్ర, లత పాల్గొన్నారు.

# యువత మత్తుపదార్థాలకు బానిస కావద్దు



కడప. పెన్ పవర్, మార్చి, 18:యువత మత్తుపదార్థాలకు బానిస కావద్దని పలువురు నాయకులు అన్నారు. డ్రగ్స్, గంజాయి వంటి మత్తుపదార్థాలు నివారించాలని కోరుతూ డివైఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జనచైతన్యపు జాత బుధవారం సాయంత్రం కడప పాత బస్టాండ్‌కు చేరుకుని ముగింపు సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ ఓబుల్‌రెడ్డి, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి మనోహర్, జెవివి రాష్ట్ర నాయకులు రాహుల్, యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీరాజా, వ్య.కా.స జిల్లా కార్యదర్శి అన్వేష్, సిఐటియు నాయకులు రామ్మోహన్ జాతా బృందానికి స్వాగతం పలికారు. వైసిపి విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు సాయిదత్త డివైఎఫ్ఐ జాతా బృందానికి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం గంజాయి మాఫియాను అరికట్టాలని, వీటి పైన కఠిన చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ఎంతైనా ఉందన్నారు. డ్రగ్స్, గంజాయి మాఫియా లాభాల కోసం, వ్యాపారం విస్తరించడం కోసం గ్రామీణ ప్రాంతాలకు ముఖ్యంగా పాఠశాలలు, కళాశాలలో ఎంచుకుని చాక్లెట్లు, బిస్కెట్ల రూపంలో విద్యార్థులన యువతను మత్తుపదార్థాలకు బానిసలుగా చేస్తున్నారన్నారు. డ్రగ్స్, గంజాయి మాఫియాను తరిమి కొట్టాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, అందరం కలిసి ఐక్యంగా పోరాడి ఈ డ్రగ్స్, గంజాయిని తరిమికొడదామని పిలుపునిచ్చారు. డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ముడియం చిన్ని వీరనాల శివకుమార్ మాట్లాడుతూ డ్రగ్స్ గంజాయి అరికట్టాలని జనచైతన్య జీపు జాత పేరుతో రెండు రోజులు పాటు ఆరు నియోజకవర్గ కేంద్రాలు, 20 మండలాలు, 400 కిలోమీటర్లు జిల్లా వ్యాప్తంగా జీపు జాత కొనసాగిందన్నారు. ఈ జాతకు జిల్లా వ్యాప్తంగా ప్రతి ఒక్కరు జాతీయ బృందానికి సహకరించిన ప్రతి ఒక్కరికి డివైఎఫ్ఐ కడప జిల్లా కమిటీ తరపున ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు గండిసునిల్ కుమార్, జిల్లా కమిటీ సభ్యులు విజరు కెవిపిఎస్ జిల్లా నాయకులు రఘు, ఉదరు పాల్గొన్నారు. జమ్మలమడుగు : డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాల నిర్మూలన కోసం కలసికట్టుగా ముందుకు సాగుదామని డాక్టర్ అగస్టిన్ రాజ్, అర్బన్ ఎస్ఐ రామకృష్ణ తెలిపారు. డివైఎఫ్ఐ జీపుజాతా బుధవారం జమ్మలమడుగుకు చేరుకున్న సందర్భంలో పాత బస్టాండ్‌లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత నేటి సమాజంలో అట్రాక్షన్, స్టైల్ కోసం మత్తు పదార్థాలకు అలవాటు పడుతున్నారన్నారు. వీటి వలన జరిగే అనర్థాలను గ్రహించలేక ఉజ్వల భవిష్యత్ ను నాశనం చేసుకుంటున్నారు. అందరం సుందర సమాజం కోసం డ్రగ్స్, గంజాయి రహిత సమాజం కోసం పాటుపడదామని తెలిపారు. డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరణాల శివకుమార్ మాట్లాడుతూ యువత సమాజానికి, కుటుంబాలకు ఉపయోగపడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు చిన్ని, ఎపి చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి వీరనాల శివ నారాయణ, సిఐటియు పట్టణ గౌరవాధ్యక్షులు ఏసుదాసు, సిఐటియు పట్టణ ఉపాధ్యక్షులు వినరు, డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు గండి సునీల్‌కుమార్, జిల్లా కమిటీ సభ్యులు విజరు, డివైఎఫ్ఐ పట్టణ నాయకులు సూరి, రాఘవ, ఓంకార్, ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి హరిబాబు పాల్గొన్నారు. ముద్దనూరు : డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాల నిర్మూలన కోసం డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో చేపట్టిన జన చైతన్య జీపుజాతా ముద్దనూరుకు చేరుకుంది. పాత బస్టాండ్ కూడలిలో డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరణాల శివకుమార్ మాట్లాడుతూ యువత డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాల జోలికి వెళ్లకుండా ఉండాలంటే ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధి పరిశ్రమలు ఏర్పాటు చేయడమే ఏకైక మార్గమన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు చిన్ని, జిల్లా ఉపాధ్యక్షుడు గండి సునీల్ కుమార్ జిల్లా కమిటీ సభ్యుడు విజరు ముద్దనూరు మండల నాయకులు సురేష్ సుదర్శన్ పాల్గొన్నారు. ఎర్రగుంట్ల: డ్రగ్స్, మత్తు పదార్థాల జోలికి ఎవరు వెళ్ళవద్దని సిఐ విశ్వనాథరెడ్డి తెలిపారు. జీపుజాతా పట్టణానికి చేరుకున్న సందర్భంగా స్థానిక నాలుగు రోడ్ల కూడలిలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ సమాజ మార్పు కోసం చేసే ఇటువంటి కార్యక్రమాలను డివైఎఫ్ఐ నాయకత్వం నిర్వహించడం పట్ల అభినందనలు తెలిపారు. డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు చిన్ని, శివకుమార్ మాట్లాడుతూ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టాలని తెలిపారు. ఉక్కు పరిశ్రమను ప్రభుత్వం వెంటనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఖాజీపేట : యువత డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాల జోలికి వెళ్లకుండా ఉండాలంటే ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధి పరిశ్రమలు ఏర్పాటే ఏకైక మార్గమని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని అన్నారు. జీపుజాతా ఖాజీపేటకు చేరుకుంది. కార్యక్రమంలో వ్య.వసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి అన్వేష్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరణాల శివకుమార్, మాజీ ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు రాజశేఖర్‌రెడ్డి, మాజీ జిల్లా ఉపాధ్యక్షులు గండిసునీల్, జిల్లా కమిటీ సభ్యులు విజరు, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకుడు షేక్ హాజీ గౌస్ పాల్గొన్నారు.

01
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
క్లాసిఫైడ్ యాడ్స్
కేవలం
యాడ్ 100/-కే
'ఐదు రోజులకు'
'4 సెం.మీ 4 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి'
93948 55244
షరతులు వర్తిస్తాయి

# వైభవంగా నాయుడుపేట శ్రీ పోలేరమ్మ మొదటి చాటింపు...



నాయుడుపేట, పెన్ పవర్, మార్చి 18 నాయుడుపేటలో వెలసి ఉన్న గ్రామదేవత శ్రీ పోలేరమ్మ జాతర కార్యక్రమంలో భాగంగా మొదటి చాటింపు మంగళవారం రాత్రి అత్యంత వైభవంగా నిర్వహించారు.దేవాదాయశాఖ అధికారుల తోపాటు విన్నమాల పేదకాపు అరవభూమి శ్రీనివాసులురెడ్డి,ఆలయ నిర్మాణ వారసులు నల్లబోతుల రామారావు,ఆలయ ఛైర్మెన్ నానబాల సుబ్బారావు,గ్రామ పెద్దలు ఆకుల కుబేరు మణి,విన్నమాల గ్రామస్తులతో మొదటగా అమ్మవారి పుట్టినిల్లుగా కుమ్మరి వీధి నుండి శ్రీపోలేరమ్మ అమ్మవారి మట్టి ప్రతిమను శెట్టిపల్లి వారి వీధిలో ఉన్న అత్తగారింటికి చేర్చి అలంకరించిన అనంతరం మార్కెట్ రోడ్డు మార్గంలో కుంభం పోసి శ్రీ పోలేరమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం మార్కెట్ దగ్గర ఉన్న వారది వద్ద శ్రీ పోలేరమ్మ మట్టి విగ్రహానికి నిమజ్జనం నిర్వహించారు. శ్రీ పోలేరమ్మ మొదటి సాటింపు తో మంగళవారం రాత్రి పట్టణం సందడిగా నెలకొంది.మే 5. 6 తారీకులలో జాతర నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లను చేశామని దేవాదాయ ధర్మాదాయ శాఖ ఈవో నవీన్ కుమార్ తెలిపారు.ఈ కార్యక్రమంలో విన్నమాల గ్రామస్తులు,పలువు ఆలయ కమిటీ సభ్యులు,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# హాస్పిటల్ అడ్మినిస్ట్రేషన్ పీజీ డాక్టర్ మృదులకు ప్రథమ బహుమతి

అనంతపురం : పెన్ పవర్, మార్చి, 18: ప్రభుత్వ వైద్య కళాశాల హాస్పిటల్ అడ్మినిస్ట్రేషన్ పోస్ట్ గ్రాడ్యుయేట్ ప్రథమ సంవత్సరం విద్యార్థిని, మొట్టమొదటి పీజీ స్టూడెంట్ డాక్టర్ మృదులకు బీకాన్–2026 నేషనల్ కాన్ఫరెన్స్ లో జాతీయస్థాయిలో జరిగిన క్విజ్ పోటీలో ప్రథమ బహుమతి సాధించడం మెడికల్ కళాశాలకు గర్వకారణమని ఇంచార్జీ ప్రిన్సిపాల్ ఆచార్య డాక్టర్ శంకర్ తెలిపారు. ఇంకా ప్రవేశం పొంది వారం రోజులే అయినా, నేషనల్ కన్ఫరెన్సో హాస్పిటల్ అడ్మినిస్ట్రేషన్ ప్రధాన విభాగాధిపతి ఆచార్య డాక్టర్ శ్రీనివాస్ శౌరి పర్యవేక్షణలో శిక్షణ పొంది



హైదరాబాదులోని నిజామ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సెన్సెస్ లో ఈ నెల 14, 15 తేదీలలో జరిగిన హాస్పిటల్ అడ్మినిస్ట్రేషన్ నేషనల్ కాన్ఫరెన్స్ బీకాన్–2026 సదస్సులో క్విజ్ విభాగంలో ప్రథమ బహుమతి సాధించడం చాలా స్ఫూర్తిదాయకమని ఇన్చార్జి ప్రిన్సిపాల్ ఆచార్య డాక్టర్ శంకర్ తెలిపారు.